ఈనాడు - విజయవాడ - 30-1-2013

# ప్రగతిశీల భావాలందించిన కవిరాజు

● రాళ్లబండికి త్రిపురనేని స్మారక పురస్కారం

గుడ్లవల్లేరు, న్యూస్‌టుడే

అర్ధ శతాబ్దం కిందటే సమాజ హితాన్ని కోరి తన రచనా సాహిత్యం, సామాజిక ఉద్యమం ద్వారా ప్రగతిశీల భావనలను ప్రపంచానికి అందించిన మహాపురుషుడు కవిరాజు త్రిపురనేని రామస్వామిచౌదరి అని శాసనసభ ఉపసభాపతి మల్లు భట్టివిక్రమార్క కొనియాడారు. కృష్ణా జిల్లా గుడ్లవల్లేరు మండలం అంగలూరులో మంగళవారం తిపిర్నేని ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కవిరాజు త్రిపురనేని రామస్వామిచౌదరి స్మారక ప్రథమ పురస్కార ప్రదానోత్సవంలో ఆయన ప్రసంగించారు. రాష్ట్ర ప్రభుత్వ మాజీ సాంకేతిక ముఖ్య సలహాదారు, ప్రజ్ఞా భారతి ఛైర్మన్ డాక్టర్ త్రిపురనేని హనుమాన్‌చౌదరి సభాధ్యక్షత వహించారు. కవిరాజు తొలి స్మారక పురస్కారాన్ని ఆశుకవి, రాష్ట్ర సాంస్కృతిక శాఖ సంచాలకులు డాక్టర్ రాళ్లబండి కవితాప్రసాద్‌కు అందజేశారు. ఈ పురస్కారం కింద రూ.50 వేల నగదు, ప్రశంసాపత్రం, జ్ఞాపికలను అందజేశారు. ఇకపై ఏటా తాను కవిరాజు పురస్కారాలను అందజేస్తానని తిపిర్నేని ఫౌండేషన్ కన్వీనర్ తిపిర్నేని శ్రీనివాస్ అమెరికా నుంచి టెలీసందేశాన్ని విన్పించారు.




రాళ్లబండి కవితాప్రసాద్‌కు పురస్కారాన్ని అందజేస్తున్న భట్టివిక్రమార్క, టీహెచ్.చౌదరి, వడ్డే శోభనాద్రీశ్వరరావు, మంజులత, కొండవీటి జ్యోతిర్మయి తదితరులు